గౌరవనీయ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ రమేష్ రంగనాథన్

మరియు

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ గుడి సేవ శ్యామ్ ప్రసాద్

రెఫెర్డ్ కేసు నెంబరు.12/2004

తీర్పు:

(గౌరనీయ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ రమేష్ రంగనాథ్ గారిచే వెలువరించబడెను.)

ఇన్ కమ్- టాక్స్ అప్పిలేట్ (ట్రిబ్యునల్, హైదరాబాద్) బెంచ్-ఎ, వారిచే, క్రింది రెండు ప్రశ్నలు మాకు సూచించబడినవి.

(i)కేసులోని వాస్తవాలు,పరిస్థితుల దృష్ట్యా, రూ.5,76,000/-సొమ్మును స్టేట్ ట్రేడింగ్ కార్పోరేషనుకు కట్టవలసినదిగా ట్రిబ్యునల్ ఆదేశించుట, అందులోనూ, అది అనిశ్చయమైన బాధ్యత అయినపుడు, ట్రిబ్యునల్ చేసినది సరియైనదేనా?

(ii) కేసులోని వాస్తవాలు, పరిస్థితుల దృష్ట్యా, కాంట్రాక్టును నిర్వహించుటలో జరిగిన , ఆలస్యమునకు ఆరోపించి,పరిసమాప్త నష్టములు చెల్లించే బాధ్యత వహించాలని, గణన సంవత్సరములో మదింపుదారుడు క్రమ పద్ధతిలో నష్టములను ఆలస్యమునకు ఆరోపించి, దానిని ముందు జాగ్రత్తగా మునపటి సంవత్సరమునకు ఆపాదించుట కారణముగా మదింపుదారుని మొత్తము ఆదాయము యొక్క జమా ఖర్చుల పట్టిక నుండి తగ్గింపదగిన పైకమును అనుమతించుటలోట్రిబ్యునల్ వారి తీర్మానము చట్టరీత్యా సరియైనదేనా?

అసెస్ మెంట్ సంవత్సరము 1984-85 కు మొదటి ప్రశ్నలో, సంబంధించిన మదింపుదారుని స్వంత కేసులో ట్రిబ్యునల్ తన మునుపటి తీర్పును అనుసరించుచూ,రెవిన్యూకు వ్యతిరేకముగా తీర్మానించిరి.చట్ట సంబంధమైన ఆరు ప్రశ్నలు, అసెస్మెంట్ సంవత్సరము 1984-85కు గాను, అదే మదింపుదారునకు సంబంధించినవి, ఈ కోర్టువారి అభిప్రాయము కొరకు ఆర్.సి.సంఖ్య.71/1993 ద్వారా సూచించిరి.కానీ, మొదటి ప్రశ్న సూచించబడలేదు.మునుపటి అసెస్ మెంట్ సంవత్సరము 1984-85 గాను, మదింపుదారుని స్వంత కేసులో ట్రిబ్యునల్ వారిచ్చిన వారి ఉత్తర్వునే,ట్రిబ్యునల్

అనుసరించుట వలన, మరియు ఈ కోర్టులోని ఆర్.సి.సంఖ్య.71/1993లో ఈ ప్రశ్న సూచించబడలేదు. కావున, మొదటి ప్రశ్నకు సంబంధించి సమాధానము ఇచ్చుటకు మేము నిరాకరించుచున్నాము.

రెండవ ప్రశ్నలో అసెస్ మెంట్ సంవత్సరము 1984-85కు గాను, మదింపుదారుని స్వంత కేసులో ట్రిబ్యునల్ తన మునుపటి ఉత్తర్వునే అనుసరించెను.అసెస్ మెంట్ సంవత్సరము 1984-85 కు గాను, మదింపు దారుని స్వంత కేసులో జారీ చేసిన ఉత్తర్వు,ట్రిబ్యునల్ అసెస్ మెంట్ సంవత్సరము 1982-83కు గాను, మదింపుదారుని స్వంత కేసులో జారీ చేసిన తన మునుపటి ఉత్తర్వుపై ఆధారపడి ఇచ్చినది.

ఆర్.సి.సంఖ్య.342/1991 ద్వారా ఈ కోర్టుకు సూచించబడిన ప్రశ్నలలోని రెండవ ప్రశ్న, అసెస్ మెంట్ సంవత్సరము 1982-83కు గాను మదింపుదారుని కేసుకు సంబంధించినది.ఈ కోర్టు యొక్క ద్విసభ్య ధర్మసనము వారు ఆర్.సి.సంఖ్య.342/1991 కేసులో, తేది.08-08-2013 నాటి ఉత్తర్వులో రెవెన్యూ వారికి వ్యతిరేకము గానూ, మదింపుదారునికి అనుకూలము గానూ తీర్మానించి, ఈ ప్రశ్నను స్థిరముగా పరిష్కరించిరి.

తేది. 08-08-2013నాడు ఆర్.సి.సంఖ్య.342/1991లో ఈ కోర్టు వారి మునుపటి ఉత్తర్వును అనుసరించి, రెవెన్యూకు వ్యతిరేకము గానూ, మదింపుదారునికి అనుకూలము గానూ రెండవ ప్రశ్నకు జవాబును స్థిర పరచిరి. ఆ ప్రకారముగా, రెఫెర్డ్ కేసు పరిష్కరించబడినది.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే కూడా పరిష్కరించబడతాయి.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులేదు.

**తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ రమేష్ రంగనాథ్**

**న్యాయమూర్తి శ్రీ గుడిసేవ శ్యామ్ ప్రసాద్**

తేదీ: 07 డిసెంబర్, 2017